గౌరవనీయులైన న్యాయమూర్తి శ్రీ రాజా ఎలాంగో క్రిమినల్ అప్పీలు నెంబరు.555/2016

తీర్పు:

మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్, జంగారెడ్డి గూడెం, సి.సి.నెం.222/2014లో తేది.20-05-2016లో జారీ చేసిన డాకెట్ ఉత్తర్వు వలన వ్యధితుడైన ఫిర్యాది/అప్పీలుదారుడు ద్వారా, క్రిమినల్ ప్రొసీజర్ కోడ్, సెక్షన్ 378(4) క్రింద ప్రస్తుత క్రిమినల్ అప్పీలు దాఖలైనది.

అప్పీలుదారుడు తన వ్యాపార ప్రయోజనం కొరకు, 25-11-2012, ప్రామిసరీ నోట్ అమలు చేయుచు, సంవత్సరమునకు 24% వడ్డీతో చెల్లించుటకు అంగీకరించుచూ తన వద్ద నుండి, మొదటి ప్రతివాది రూ.1,00,000/- ఋణముగా తీసుకున్నట్లు, కానీ పేర్కొన్న మొత్తమును చెల్లించుటలో అతను విఫలమైనట్లు, అప్పీలుదారుడు మొదటి ప్రతివాదిపై అన్యాక్రాంత పత్రముల చట్టము (నెగోషియబుల్ ఇన్స్ట్రుమెంట్స్ యాక్ట్) (క్లుప్తంగా చట్టం) 138 క్రింద, మొదటి తరగతి జ్యూడీషియల్ మేజిస్ట్రేట్ కోర్టులో ఫిర్యాదును దాఖలు చేసెను.తరువాత కాలంలో, అనేక మార్లు గట్టిగా కోరిన మీదట, పాక్షిక చెల్లింపు నిమిత్తం, మొదటి ప్రతివాది, అప్పీలుదారునికి రూ.90,000/- కొరకు చెక్కు జారీ చేసెను. అప్పీలుదారుడు,అటువంటి చెక్కును తన బ్యాంకులో వేసినప్పుడు, “ఖాతా ముగించబడినది” అను కారణముపై అది తిరస్కరించబడినది.అందువలన, ఎన్.ఐ. సెక్షన్ 138 క్రింద, నేరముపై అప్పీలుదారుడు మొదటి ప్రతివాదిపై ఫిర్యాదు దాఖలు చేసెను.ఈ కేసును సి.సి.నెం.222/2014గా నమోదు చేయబడినది. తేదీ.20-05-2016 న విచారణ కోర్టు సమక్షమున, అప్పీలుదారుడు/ఫిర్యాది హాజరు కానందున, విచారణ కోర్టు హాజరు కాని కారణముపై ఎన్.ఐ.చట్టం, సెక్షన్ 138 క్రింది నేరముపై, మొదటి ప్రతివాదిని నిర్ధోషిగా పేర్కొనుచూ ఫిర్యాదును కొట్టివేసినది. దీనినే సవాలు చేస్తూ, ప్రస్తుత క్రిమినల్ అప్పీలు దాఖలైనది.

మొదటి ప్రతివాది పై నోటీసు అంద చేయబడినప్పటికీ, ఆయన తరపున ఎటువంటి ప్రాతినిధ్యము లేదు.పిటిషనర్ తరపు విద్యావంతుడైన న్యాయవాది వాదనలను విని, రికార్డులోని సాక్ష్యములు పరిశీలించబడినవి.

ప్రతి విచారణ తేదిలలోను, పిటిషనరు విచారణ కోర్టులో హాజరైనట్లు గాను, మరియు 01-04-2016న విచారణ కోర్టు నిందితునిపై తాజా వారెంట్లు జారీ చేసి, 29-06-2016కు వేసెననియు, ఈ మధ్య కాలంలో, 29-04-2016న నిందితుడు విచారణ కోర్టుకు వెళ్లినట్లు, తన పైన పెండింగులో ఉన్న వారెంట్లను ఉపసంహరించుటకు పిటిషను వేసెను మరియు, అతను బెయలుపై విడుదల చేయబడినట్లు మరియు, 3-05-2016,10-05-2016 మరియు 20-05-2016 తేదీలలో కేసును పోస్టు చేయబడినట్లు, మరియు, కేసు వాయిదాల విషయం, పిటిషనరుకు తెలియదనియు, మరియు ఆయా తేదీలలో అతను విచారణ కోర్టు సమక్షమున హాజరు కాలేకపోయినట్లు అందు వలన, హాజరు గాని కారణంగా కేసు కొట్టివేయబడినట్లు, పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది నివేదించెను.

కేసు యొక్క వాస్తవములు మరియు పరిస్థితులు పరిగణించుచూ మరియు, పిటిషనరు యొక్క ప్రాజ్ఞ న్యాయవాది నివేదనల దృష్ట్యా, ఈ న్యాయస్థానం ఈ క్రింది ఉత్తర్వును జారీ చేయుటకు మొగ్గు చూపు చున్నది:

క్రిమినల్ అప్పీలు అనుకూలంగా పరిష్కరించబడినది, మరియు మొదటి తరగతి జుడీషియల్ మేజిస్ట్రేట్, జంగారెడ్డి గూడెం, మొదటి ప్రతివాది/ నిందితునకు నోటీసు జారీ చేసిన తదుపరి, సి.సి.నెం.222/2014ను తిరిగి పునరుద్ధరించవాల్సిందిగా ఆదేశించడమైనది మరియు

చట్ట ప్రకారం సి.సి.ని పరిష్కరించవలెను.పెడింగ్ లో పిటిషన్లు ఏమైనా ఉంటే, అవి కూడా పరిష్కరించబడినవి.

**న్యాయమూర్తి రాజా ఇలాంగో**

**అక్టోబర్ 14,2016.**